


www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

## తెలంగాణ దిక్సూచి

మంగళవారం | 09 | డిసెంబర్ | 2025 | పేజీలు: 08


# అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

### ప్రజావాణికి 114 ఫిర్యాదులు స్వీకరణ

### మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అదనపు కలెక్టర్ విజేందర్ రెడ్డి



**మేడ్చల్, అక్షిత బ్యూరో:** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చినఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను లా ఆఫీసర్ చంద్రావతితో కలిసి మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి స్వీకరించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (114) ఫిర్యాదులు ..మిగతా 2లో



# ప్రతి కిట్‌ను చెక్ లిస్ట్‌తో సరిపోల్చుకోవాలి

### పటిష్టంగా సామాగ్రి పంపిణీ, స్వీకరణ

### పోస్టల్ బ్యాలెట్ సామాగ్రి పోలింగ్ బాక్సుల పరిశీలన

### కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ టౌన్, అక్షిత న్యూస్ :** గ్రామపంచాయతీ ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ ప్రక్రియను జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి  డిఆర్సి కేంద్రాల ఇన్చార్జిలను ఆదేశించారు.  సోమవారం ఆమె  కేతేపల్లి మండల కేంద్రంలోని డి పాల్  పాఠశాలలో ఏర్పాటుచేసిన గ్రామ పంచాయతీ ఎన్నికల సామాగ్రి  పంపిణీ,స్వీకరణ కేంద్రాన్ని తనిఖీ చేశారు.  ఎన్నికల సామాగ్రి, పోస్టల్ బ్యాలెట్ సామాగ్రిని, పోలింగ్ బాక్సులను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల నిర్వహణ అత్యంత బాధ్యతతో నిర్వర్తించాల్సిన ప్రక్రియ అని, పోలింగ్ సిబ్బందికి కావాల్సిన సామాగ్రిని సరైన సమయానికి, సరైన ప్రోటోకాల్ ప్రకారం అందించాలని, ప్రతి కిట్ ను చెక్ లిస్ట్ తో సరిపోల్చి చూసుకొని పంపిణీ చేయాలన్నారు.పోలింగ్ ముగిసిన తర్వాత  రిసెప్షన్ సమయంలో సైతం ఇదే విధంగా అన్ని క్షున్నంగా పరిశీలించి తీసుకోవాలని,  రికార్డింగ్, ధ్రువీకరణ పనులు కచ్చితంగా జరిగేలా చూడాలన్నారు. అలాగే సెంటర్లో ఏర్పాటు చేసిన సౌకర్యాలు భద్రతా ..మిగతా 2లో





# లోటుపాట్లకు తావివ్వరాదు

### పంచాయతీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

### కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్, అక్షిత ప్రతినిధి :** గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లను చేస్తున్నామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, సంబంధిత అధికారులతో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ..మిగతా 2లో

# అలసత్వం వద్దు సజావుగా ఎన్నికలు చేపట్టాలి

### కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :** పంచాయతీ మొదటి విడత  ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలని  జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. రాజాపూర్, నవాపేట్ మండలాలలో ప్రిసైడింగ్ అధికారులకు(పిఓ)లకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాలను సోమవారం జిల్లా కలెక్టర్ పర్యవేక్షించారు. శిక్షణలో పాల్గొన్న ..మిగతా 2లో



# పకడ్బందీగా పోలింగ్ ప్రక్రియ

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి, అక్షిత ప్రతినిధి :** గ్రామపంచాయతీ ఎన్నికల మొదటి విడత పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. సోమవారం గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా మొదటి ..మిగతా 2లో

## పకడ్బందీగా పోలింగ్ ప్రక్రియ



**మొదటి పేజీ తరువాయి...**

విడత మండలాల్లో ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రక్రియను నిర్వహించారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఈరోజు పెద్దమందడి, ఖిల్లా గణపురం మండలాల్లోని ఎంపీడీవో కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాల్ని సందర్శించారు. పోలింగ్ కోసం ఏర్పాటు చేసిన సదుపాయాలు, సిబ్బంది విధుల నిర్వహణను, పోలింగ్ సరళిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల పోలింగ్ పూర్తిగా స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. విధుల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, ప్రతి ఓటు ప్రజాస్వామ్య ప్రక్రియలో కీలకమని కలెక్టర్ సూచించారు. ఫారం 14 దరఖాస్తు చేసుకున్న వారందరూ ఓటు హక్కు వినియోగించుకునేలా సిబ్బంది సహకరించాలని సూచించారు. ఎన్నికల విధుల అపాయింట్మెంట్ ఆర్డర్ కాపీ, (వోటర్ ఐడీ) లేదా మరో గుర్తింపు కార్డు జిరాక్స్ తనిఖీ చేయాలన్నారు. ఓటు వేసిన వారిని ఓటర్ లిస్ట్‌లో నమోదు చేయాలని సూచించారు. అంతేకాక, పోలింగ్ సమయంలో ఎటువంటి లోపాలు లేదా ఇబ్బందులు తలెత్తకుండా ముందుగానే చర్యలు తీసుకోవాలని, నియమ నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఆయన ఉద్యోగులను ఆదేశించారు. ఓటు వేయడానికి వచ్చిన వారితో మాట్లాడుతూ ఎన్నికల్లో పాల్గొని సిబ్బంది ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. పెద్దమందడి తహసిల్దార్ పాండు నాయక్, ఎంపీడీవో పరిణత, ఘనపురం తహసిల్దార్ సుగుణ, ఎంపీడీవో విజయసింహారెడ్డి, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## లోటుపాట్లకు తావివ్వరాదు




**మొదటి పేజీ తరువాయి...**

కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికలు నిర్వహించే అన్ని పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు తక్షణమే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియలో ఎటువంటి లోటుపాట్లు కలగకూడదని అన్నారు. ఆన్లైన్ మాధ్యమం ద్వారా సమావేశంలో పాల్గొన్న తహసిల్దారులు, ఎంపీడీవోలకు మరొకసారి ఎన్నికల నిర్వహణ విధివిధానాలపై సూచనలు చేశారు. ఎన్నికల నిర్వహణలో జాగ్రత్తగా వ్యవహరించాలని చెప్పారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రంలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఎన్నికల సిబ్బంది, సామాగ్రి తరలింపునకు సరిపడినన్ని వాహనాలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఏఎస్పీ ఉపేంద్ర రెడ్డి, డిపిఓ శ్రీనివాస్, డీఈవో భోజన్న, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కిట్‌ను చెక్ లిస్ట్‌తో సరిపోల్చుకోవాలి

**మొదటి పేజీ తరువాయి...**



ప్రమాణాలు, సీసీ కెమెరాల పర్యవేక్షణ, త్రాగునీరు, ర్యాంపులు, వీల్ చైర్లు, లైటింగ్ తదితర ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. అధికారులందరూ జాగ్రత్తగా పనిచేయాలని అన్నారు.

జడ్పీ సీఈవో శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి వెంకటయ్య, నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి , కేతపల్లి తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీవో బి .శ్రీనివాసులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# అలసత్వం వద్దు సజావుగా ఎన్నికలు చేపట్టాలి

**మొదటి పేజీ తరువాయి...**

పిఓలను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఎన్నికల ప్రక్రియ నిర్వహించాలని అన్నారు.

డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల దగ్గర ఎన్నికల సామగ్రి తీసుకునేటప్పుడు బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు ఇతర ఎన్నికల సామాగ్రి సరిగ్గా ఉందా లేదా అని ఒకటికి రెండు సార్లు సరిచూసుకోవాలని అన్నారు.

బ్యాలెట్ బాక్స్ లు సరిగ్గా పని చేస్తున్నాయా లేదా, బ్యాలెట్ పేపర్లు అన్ని సరిగ్గా ఉన్నాయా, ఏవైనా చినిగి ఉన్నాయా, సీరియల్ నంబర్లు సరిగ్గా ఉన్నాయా లేవా చూసుకోవాలని అన్నారు.

పిఓలు బ్యాలెట్ పేపర్ అకౌంట్ ను సరిగ్గా నిర్వహించాలని అన్నారు.

ఎన్నికల ప్రక్రియ మధ్యాహ్నం ఒంటి గంటకు ముగుస్తుంది కనుక, పీఓలు వెంటనే బ్యాలెట్ బాక్స్ ను సరిగ్గా సీల్ చేసి సంబంధిత రిటర్నింగ్ అధికారులకు అందించాలని అన్నారు. అదే రోజు మధ్యాహ్నం రెండు



గంటలకు ఓట్ల లెక్కింపు(కౌంటింగ్) ప్రక్రియ మొదలవుతుందని అన్నారు. కౌంటింగ్ ప్రక్రియ ముగియగానే గెలిచిన అభ్యర్థులకు ధ్రువపత్రాలు (సర్టిఫికెట్లు) జారీ చేసి అదే రోజు ఉప సర్పంచ్ ఎన్నికలు కూడా నిర్వహించాలని ఆమె తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థుల గెలుపు/ఓటములకు ఒక్క ఓటు కూడా చాలా ముఖ్యంగా పరిగణిస్తారు. కాబట్టి పిఓలు అత్యంత జాగ్రత్తగా, పారదర్శకంగా ఎన్నికల నియమావళిని పాటిస్తూ, ఎటువంటి తప్పులు దొర్లకొండ ప్రశాంతంగా నిర్వహించాలని ఆదేశించారు. రాజాపూర్ ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్ ను కలెక్టర్ సందర్శించారు. ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది

పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకోవాలని అన్నారు. కలెక్టర్ తో పాటు ఎంపిడిఓ, తహశీల్దార్, మనల అధికారులు పాల్గొన్నారు

# గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా

### సర్పంచ్ అభ్యర్థి సుక్క ముత్యాలు

**వలిగొండ/ అక్షిత న్యూస్:** నాపై నమ్మకంతో టీవీ రిమోట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా అని అరూరు గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి సుక్క ముత్యాలు అన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలను తొలగించి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని సోమవారం రోజు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని ప్రజలు తమకు





ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి తమను ఆశీర్వదిస్తే గ్రామానికి ప్రభుత్వం నుండి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు.

ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవ చేస్తానని హామీ ఇస్తూ కార్యకర్తలతో గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

**మొదటి పేజీ తరువాయి...**

అందాయన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టరు సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ఆన్ లైన్ లో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు వెంటనే క్లియర్ చేయాలన్నారు. ప్రజావాణి



కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా సిఎంఓ ప్రజావాణి పెండింగ్ కేసులను కూడా త్వరితగతిన పరిష్కరించాలని వివిధ శాఖల అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY



# పదాతిదళానికి గీతం సేవలు

### రక్షణ సేకరణ నిర్వహణ వ్యవస్థను అభివృద్ధి చేసిన గీతం సీఎస్ఈ అధ్యాపకులు విద్యార్థులు



**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి:** న్యూఢిల్లీలోని భారత సైన్యం, పదాతిదళ ప్రధాన కార్యాలయం కోసం'రక్షణ సేకరణ నిర్వహణ వ్యవస్థ' అభివృద్ధి,విస్తరణకు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదు తోడ్పాటును అందించింది.గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ ఆచార్యురాలు ప్రొఫెసర్ ప్రీతి అంబరీష్ పర్వేకర్ నేతృత్వంలోని నలుగురు సభ్యుల బృందం ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తిచేసింది.ప్రధాన పరిశోధకురాలిగా వ్యవహరించిన ప్రొఫెసర్ ప్రీతి 2025 మే నుంచి నవంబర్ వరకు ఈ ప్రాజెక్టును నడిపించారు.నిరంతరం దశలవారీ విస్తరణల ద్వారా సజావుగా పురోగతిని నిర్ధారించారు.ఆమెకు సహాయ పరిశోధకుడిగా (కో-ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్) డాక్టర్ ఎస్. రామకృష్ణ, ఇద్దరు విద్యార్థి డెవలపర్లు- నిడదవోలు కుందన్, దిగుడాడి ప్రణశ్ రాహుల్ మద్దతు ఇచ్చారు.పదాతిదళంలో సేకరణ ప్రక్రియలను క్రమబద్ధీకరించి, బలోపేతం చేయడానికి రూపొందించిన ఈ వ్యవస్థ ఇప్పుడు పూర్తిగా సిద్ధమై, వినియోగ దశకు చేరుకుంది.ఇది జాతీయ రక్షణ కార్యకలాపాలకు గీతం హైదరాబాదు చేసిన గణనీయమైన సహకారాన్ని సూచిస్తోంది.ఈ విజయానికి గుర్తింపుగా,ఇండియన్ ఆర్మీ ఇన్ ఫాంట్రీ ప్రధాన కార్యాలయం ప్రొఫెసర్ ప్రీతి,ఆమె బృందాన్ని ఇటీవల జరిగిన తుది విస్తరణ, వ్యవస్థ ప్రదర్శన,సత్కార కార్యక్రమానికి న్యూఢిల్లీకి అధికారికంగా ఆహ్వానించింది.



ఈ మైలురాయి గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగానికి గర్వకారణంగా నిలుస్తుంది. ఇది ప్రభావవంతమైన,దేశ-కేంద్రీకృత సాంకేతిక ఆవిష్కరణలను ముందుకు తీసుకెళ్లడంలో ప్రొఫెసర్ ప్రీతి నాయకత్వాన్ని బలోపేతం చేస్తుంది.

# ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్



**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని జిల్లా వేర్ హౌజ్ గోదాములలో భద్రపర్చిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల (ఈవీఎంల)ను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి సోమవారం అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు.

కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని జిల్లాకు సంబంధించి స్ట్రాంగ్ రూమ్ లలో భద్రపర్చిన ఈవీఎంలను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కలెక్టర్ పరిశీలించారు. ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

ఈ తనిఖీలో తహసీల్దార్ శ్రీకాంత్, ఎన్నికల నాయబ్ తహసీల్దార్ రంజిత్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు టిడిపి నుండి శ్యామ్, ఏ ఐ ఎం ఐ ఎం నుండి ఫైజొద్దీన్, బిజెపి నుండి హరిశంకర్, వైఎస్సార్ సిపి నుండి రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన స్వతంత్ర అభ్యర్థి బందారపు నవీన్

**వలిగొండ/ అక్షిత న్యూస్:** మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన బంధారపు నవీన్ (దాత) స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దేశబోయిన బాలస్వామికి మద్దతు తెలుపుతూ బాలస్వామి యాదవ్ గెలుపుకు కృషి చేస్తూ భారీ మెజారిటీతో గెలిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాద శంకర్ గౌడ్,మాజీ ఉపసర్పంచ్ కందుల నరేష్,బద్దం నరసింహ,బద్దం మల్లేష్, మహమ్మద్ జానీ,కందుల నరసింహ (పోలీస్),పంతంగి శ్రీనివాస్,దుబ్బ మహేష్,మార్క శీను,పద్మమ్మ,సునీత, యాదమ్మ,కమలమ్మ,మమత, లక్ష్మమ్మ,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



# అవినీతి రహిత సమాజమే మనందరి లక్ష్యం

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్




**వరంగల్, అక్షిత బ్యూరో:** అవినీతి రహిత సమాజం ఏర్పాటు చేయడం మన అందరి లక్ష్యమని వరంగల్ సీపీ తెలిపారు. అవినీతి వ్యతిరేక వారోత్సవాలను పురస్కరించుకొని అవినీతి నిరోధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అవగాహన ర్యాలీని వరంగల్ పోలీస్ కమిషనర్ జండా ఊపి ప్రారంభించారు. హనుమకొండ జూనియర్ కళాశాల నుండి అశోక సెంటర్ వరకు నిర్వహించిన ఈ అవగాహన ర్యాలీలో విద్యార్థులతో పాటు, స్వచ్ఛంద సంస్థలకు సభ్యులు, ఏసీబీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ అవినీతిని నిర్మూలించడం ద్వారా దేశాభివృద్ధి జరుగుతుందని. భవిష్యత్తులో అవినీతి నిర్మూలనలో విద్యార్థి, యువత పాత్ర చాలా కీలకమని. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగులు లంచం అడిగితే 1064 టోల్ ఫ్రీ నంబర్ కు సమాచారం అందించాలని సీపీ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏసీబీ డి. ఎస్పీ సాంబయ్య. ఇన్స్పెక్టర్ రాజు ఇతర ఏసీబీ సిబ్బంది పాల్గొన్నారు.

# అభ్యర్థుల గెలుపుకు బత్తుల ప్రచారం

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా పలు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల గెలుపుకోసం వేములపల్లి మండలంలోని పలు గ్రామాలలో ప్రచారంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, దామరచర్ల మండలంలోని పలు గ్రామాలలో ఎమ్మెల్యే సతీమణి బత్తుల మాధవి మిర్యాలగూడ మండలంలోని పలు గ్రామాలలో ఎమ్మెల్యే తనయులు, యువ నాయకులు బత్తుల సాయి ప్రసన్న కుమార్లు గడప గడపకు ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ తమ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే, రైతు ప్రభుత్వం దేశంలో ఎన్నడూ లేని విధంగా రెండు లక్షల రుణ మాఫీ చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేదల ప్రభుత్వం అందుకే ప్రతీ పేద వాడికి సన్న బియ్యం, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ళు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే మహిళా ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం అందుకే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయల గ్యాస్ సప్సిడీ, ఇందిరమ్మ చీరలు పంపిణీ, వడ్డీ లేని రుణాలు ఎలా అనేక సంక్షేమాలు తీసుకోచ్చిందన్నారు. ప్రతిఒక్కరం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను సర్పంచులుగా ఎన్నుకొని ప్రజా ప్రభుత్వానికి బహుమతిగా ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు, మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్యకలాపాలపై సమీక్ష



**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద కలెక్టరేట్ లో వ్యవసాయ శాఖ కార్యకలాపాలపై అధికారులతో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో ప్రస్తుత యాసంగి 2025-26 పంటకాలానికి సంబంధించి పంటల సరళి విత్తనాల లభ్యత మరియు ఎరువుల లభ్యత మరియు అమ్మకాలపై సమీక్షించారు.

రైతులకు కావలసిన విత్తనాలు ఎరువులు అందుబాటులో ఉంచాలని, కల్తీ విత్తనాలు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని, యూరియా నిల్వలు ప్రతి మండలంలో అందుబాటులో ఉంచాలని వ్యవసాయ అధికారులను ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా సహకార అధికారి నీరజ, మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అతిక్రమిస్తే చర్యలు తప్పవు

**ట్రాఫిక్ అదనపు డిసిపి ప్రభాకర్ రావు**





**వరంగల్, అక్షిత బ్యూరో:** వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించి వాహనం నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని ట్రాఫిక్ అదనపు డిసిపి తెలిపారు. ట్రై సిటీ పరిధిలో నిన్న నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన వాహనదారులకు ట్రాఫిక్ శిక్షణ కేంద్రంలో అదనపు డిసిపి ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులు కౌన్సలింగ్ నిర్వహించారు.

ఈ సందర్భంగా వాహన దారులను ఉద్దేశించి మాట్లాడుతూ మీ కుటుంబ యోగ క్షేమాలను దృష్టిలో పెట్టుకొని మద్యం సేవించి వాహనం నడపటం ప్రమాదకరమని. ఇలా మద్యం సేవించి వాహనం నడపటం ద్వారా జరిగే రోడ్డు ప్రమాదాల కారణంగా ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని. అలాగే మైనర్లకు వాహనాలు అందజేయవద్దని, అలా చేస్తే వాహన యజమానిపై కేసు నమోదు బడుతుందని, వాహన దారులు తప్పక హెల్మెట్ ధరించడంతో పాటు లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్ పత్రాలు కలిగి వుండాలని. ముఖ్యంగా వాహనంపై ప్రయాణించే సమయం లో సెల్ ఫోన్ మాట్లాడవద్దని అదనపు డిసిపి వాహనదారులకు సూచించారు.

ఈ కార్యక్రమం లో ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ, ట్రాఫిక్ ట్రైనింగ్ సెంటర్ ఇన్స్ స్పెక్టర్ శ్రీనివాస్ తో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# పనిచేసే నాయకులకు పట్టం కట్టాలి

**నిజమైన ప్రజా సేవకులను ఎన్నుకోవాలి**

**వామపక్ష ప్రజాతంత్ర, లౌకిక శక్తుల అభ్యర్థులను గెలిపించాలి**

**విలేకరుల సమావేశంలో జూలకంటి రంగారెడ్డి**



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటర్లు ఆలోచించి పని చేసే నాయకులకు ఓటు వేయాలని, నిజమైన ప్రజా సేవకులను ఎన్నుకోవాలని, వామపక్ష ప్రజాతంత్ర లోక శక్తుల అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేస్తూ సమస్యల పరిష్కారం కోసం అధికారులు ప్రజాప్రతినిధులపై ఒత్తిడీ తీసుకొస్తూ గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం పాటు పడే నాయకులను ఎన్నుకోవాలన్నారు. నిస్వార్థంగా ప్రజాసేవ చేసే ఆలోచన కేవలం వామపక్ష ప్రజాతంత్ర లౌకిక శక్తుల అభ్యర్థులకు మాత్రమే ఉంటుందని అలాంటి వారిని ప్రజాపతినిధులుగా ఎన్నుకుంటే సమస్యలు పరిష్కారం కావడంతో పాటు గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక సమస్యలు నిర్వీర్యం కాకుండా గ్రామాల అభివృద్ధికి అవసరమైన సంక్షేమం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. గ్రామాల ప్రతిష్ట పెంచే సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని కోరారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో ఎక్కువ చోట్ల ఒంటరిగానే పోటీ చేస్తున్నామని కొన్ని చోట్ల పొత్తులు పెట్టుకున్నామన్నారు. ప్రస్తుతం ప్రచారం సాగుతుందని ప్రజల నుండి సానుకూల వాతావరణం ఉందన్నారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు పాదూరి శశిధర్ రెడ్డి, వినోద్ నాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, నాయకులు గోవింద్ రెడ్డి, దయానంద్, సంపత్ పాల్గొన్నారు.

## గోపాల్ పేట సర్పంచ్‌గా సువర్ణను గెలిపించండి

**బీసీ పొలిటికల్ జెఎసి చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్**



**వనపర్తి, అక్షిత ప్రతినిధి :** వనపర్తి జిల్లా గోపాల్ పేట సర్పంచిగా అధికార కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఎల్లైపోగుల సువర్ణను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. సోమవారం గోపాల్ పేట మండల కేంద్రంలో సర్పంచ్ అభ్యర్తి సువర్ణకు మద్దతుగా ప్రచారం నిర్వహించి మాట్లాడారు. గత ప్రభుత్వం గోపాల్ పేటను అభివృద్ధి చేయటంలో పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు.

అభ్యర్థి సువర్ణ ఉన్నత విద్యావంతురాలని, ఆమె భర్త ఆంజనేయులు కూడా యూనివర్సిటీలో ఉన్నత విద్యాభ్యాసం పూర్తిచేసి, న్యాయవాద వృత్తిలో ఉంటూ ప్రతినిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నారన్నారు. ప్రతిరోజూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై అవగాహన ఉండి,వాటి పరిష్కారానికి కృషిచేసే సువర్ణ ఆంజనేయులు ఉంగరం గుర్తుపై ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి నాయకులు దేవర శివ, వివి గౌడ్, అంజన్న యాదవ్, చెలిమిల్ల రామన్ గౌడ్, రమేష్, కాంగ్రెస్ పార్టీ గోపాల్ పేట సర్పంచిగా అద్యక్షులు శివన్న, శేఖర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి నా ప్రధాన కర్తవ్యం

**బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి ఎరుకల యతీశ్వర్ గౌడ్**



**ఆత్మకూర్(ఎం)అక్షిత న్యూస్:** మండలంలోని రాఘవపురం గ్రామంలో బీఆర్ఎస్ అభ్యర్థి యరుకల యతీశ్వర్ మాట్లాడుతూ నన్ను గెలిపిస్తే రాబోయే ఐదేళ్లలో మన ఊరు రూపురేలు మారిపోయే విధంగా అభివృద్ధి చేస్తానని ఒకసారి నన్ను ఆశీర్వదించాలని కోరారు, గ్రామంలో జరిగే ప్రతి ఆడపడుచు పెళ్లికి ఆర్థిక సహాయంగా 3116 అందజేస్తానని ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్నటువంటి దుప్పల్లి స్టేజి దగ్గర నుండి గ్రామానికి అనుసంధానం చేస్తూ బీటీ రోడ్డు నిర్మాణం,పల్లెర్ల రాఘవాపురం గ్రామాల మధ్య బీటీ రోడ్డు నిర్మాణం, గ్రామానికి బస్సు సౌకర్యం కొరకు కృషి చేస్తానని,ఊరగండి దగ్గర కల్వర్టు నిర్మాణం ఎస్సీ కమ్యూనిటీ,బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేస్తూ మన గ్రామంలో మొబైల్ హెల్త్ సెంటర్ ఏర్పాటు చేసి..ఆరు నెలలకు ఒకసారి ఉచిత వైద్య పరీక్షలు చేయించి మందుల పంపిణీ సౌకర్యం,మన గ్రామంలో ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఉచిత కంటి వైద్య క్యాంపు..నేను హామీ ఇచ్చిన అభివృద్ధి పనులు చేస్తానని నా యొక్క గుర్తుపై మీ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుకు వేసి గెలిపించాలని కోరుకుంటున్నాను,ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గ్రామస్తులు కార్యకర్తలు ముఖ్య నాయకులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# 9న విజయ్ దివాస్‌ని ఘనంగా నిర్వహించాలి

### మాజీ ఎంపీ నామ

### పార్లమెంట్ వేదికగా తెలంగాణ బిల్లు కోసం పోరాడిన రోజుల్ని గుర్తు చేసిన మాజీ ఎంపీ నామ



**ఖమ్మం /అక్షిత బ్యూరో :** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియలో కీలక మలుపు తిరిగిన డిసెంబర్ 9వ తేదీని విజయ్ దివాస్ గా ఘనంగా నిర్వహించుకోవాలని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చిన నేపథ్యంలో నియోజకవర్గ కేంద్రాల్లో కార్యక్రమాలు నిర్వహించి కేసీఆర్ గారి దీక్ష తెలంగాణ పోరాటం అమరుల త్యాగాలను ప్రజలకు భవిష్యత్ తరాలకు గుర్తుచేయాలని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పార్టీ శ్రేణులను కోరారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆరు దశాబ్దాలుగా అనేక దశల్లో జరిగిన ఉద్యమంలో భాగంగా స్వరాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చుకోవాలనే తుది సంకల్పంతో కేసీఆర్ చేపట్టిన దీక్ష ఫలించిన మహోన్నత ఘట్టం సాక్షత్కరించిన రోజు డిసెంబర్ 9 అని నామ గుర్తు చేశారు. తెలంగాణ ప్రజలే శ్వాసగా తెలంగాణ ప్రజల ప్రయోజనాలే పరమావధిగా ఉద్యమం సాగిందని నాటి తెలంగాణ పోరాటాన్ని అమరుల త్యాగాలను నామ స్మరించుకున్నారు.

చావు-బతుకుల మధ్య ఉన్న తెలంగాణ రాష్ట్ర సాధన సంకల్పానికి ఊపిరి పోసిన నాయకుడు కేసీఆర్

"తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో" అనే నినాదంతో మలి దశ తెలంగాణ ఉద్యమాన్ని దేశ వ్యాప్తంగా ఉప్పొంగించిన ఘనత కేసీఆర్‌దేనని నామ పేర్కొన్నారు. ప్రాణాలకు తెగించి, నిమ్స్ ఆస్పత్రిలో చావు%-%బతుకుల మధ్య ఉండి కూడా తెలంగాణ రాష్ట్ర సాధన సంకల్పాన్ని ఊపిరి పోస్తూ ముందుకు నడిపిన నాయకుడు కేసీఆర్ అంటూ కొనియాడారు. నాడు పదిహేనవ లోక్‌సభలో తాను టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేతగా, తెలంగాణ రైతు బిడ్డగా పార్లమెంట్‌లో జరిగిన బిజినెస్ అడ్వైజరీ కమిటీ సమావేశంలో స్వయంగా కేసీఆర్ దీక్ష అంశాన్ని లేవనెత్తి సభలో చర్చకు తీసుకురావాలని పోరాడానన్నారు. స్వరాష్ట్ర సాధన కోసం సహచర సభ్యుడు, ఒక ఉద్యమ నాయకుడు ఆమరణ నిరాహార దీక్షలో ఉండి చావు%-%బతుకుల మధ్య ఆస్పత్రిలో ఉన్నారని, ఆ దీక్షను విరమింపజేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని ఆ సమావేశంలో తాను స్పష్టంగా చెప్పానన్నారు. తాను వ్యక్తం చేసిన అభిప్రాయానికి అన్ని పార్టీల వారు మద్దతు తెలిపారని, నాడు బీజేపీ తరఫున దివంగత నేత సుష్మా స్వరాజ్ కూడా ఈ అంశాన్ని పార్లమెంట్ సాక్షిగా ప్రస్తావించారన్నారు. దీక్షలో ఉన్న కేసీఆర్ పరిస్థితిని పార్లమెంట్ వేదికపై గట్టిగా ప్రస్తావించి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి తెలంగాణ బిల్లును ప్రవేశపెట్టాలని నిరంతరం గళమెత్తామని తెలిపారు. అంతేకాకుండా స్పీకర్ ఫార్మాట్‌లో తాను కేసీఆర్ ఇద్దరం కూడా రాజీనామా పత్రాలు సమర్పించిన విషయాన్ని ఈ సందర్భంగా నామ గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎందరో అమరులు తమ ప్రాణాలను త్యాగం చేశారని, తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై పార్లమెంట్‌లో గళమెత్తి, సభను స్థంభింపజేసిన రోజులవని తెలియజేసారు. ఆ పోరాటాల ఫలితంగానే తెలంగాణ బిల్లు ముందుకు వచ్చి రాష్ట్ర ఆవిర్భావానికి దారి తీసిందని స్పష్టం చేశారు.

తెలంగాణ చరిత్రను తరతరాలకు గుర్తు చేయాలి – తెలంగాణ రైతు బిడ్డగా బిల్లు పై తొలి ఓటు ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం నాడు తెలంగాణ విద్యార్థి లోకం, ఉద్యమకారులు, ఉద్యోగులు నిరంతరం తమ వాణి వినిపించారన్నారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఉద్యమం ఉప్పొంగి, ఢిల్లీ మెడలు వంచి చివరికి తెలంగాణ సాధించామన్నారు, తెలంగాణ బిల్లు లోక్‌సభలో ప్రవేశపెట్టిన వేళ స్వరాష్ట్రం కోసం తెలంగాణ రైతు బిడ్డగా తానే తొలి ఓటు వేసిన విషయాన్ని నామ తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం జరిగిందన్నారు. కేసీఆర్ ఉద్యమ నాయకుడిగా ప్రాణాలకు తెగించి తెలంగాణ తీసుకొచ్చారని, ఆనాటి ఉద్యమ స్ఫూర్తి, అమరుల త్యాగం నేటి తెలంగాణ సమాజం ఎప్పటికీ మరువరాదన్నారు. అందుకే డిసెంబర్ 9 'విజయ్ దివాస్'ను ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ఘనంగా నిర్వహించి ఉద్యమ చరిత్రను ప్రజలకు గుర్తు చేయాలని నామ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

## ఆశీర్వదించి తిమ్మకపల్లి సర్పంచ్‌గా గెలిపించండి

### తిమ్మకపల్లి సర్పంచ్ అభ్యర్థి సత్తు అశోక్ రెడ్డి



**దుబ్బాక అక్షిత ప్రతినిధి:** తిమ్మకపల్లి గ్రామ ప్రజలు ఆదరించి తనను సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని సర్పంచ్ అభ్యర్థి సత్తు అశోక్ రెడ్డి అన్నారు. సోమవారం తిమ్మకపల్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరు తనకు సహాయ, సహకారాలు అందించి గ్రామ సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామంలో ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానన్నా రు. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తానని తిమ్మకపల్లి గ్రామ ప్రజలు అందరూ తమ అమూల్యమైన ఓటు వేసి సర్పంచ్ గా భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈనెల 11న జరిగే సర్పంచ్ ఎన్నికల్లో ఫుట్ బల్ గుర్తు కు ఓటు వేసి గెలిపించాలన్నారు.

## మరోసారి అవకాశం కల్పిస్తే మరింత అభివృద్ధి చేస్తా



**వలిగొండ /అక్షిత న్యూస్:** వలిగొండ మండల పరిధిలోని జాలుకాలువ గ్రామ సర్పంచ్ గా మరోసారి ప్రజలందరూ అవకాశం కల్పిస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని,టిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మద్దెల మంజుల సందీప్ అన్నారు. సోమవారం గ్రామంలో ప్రచారం చేస్తూ పలు వార్డుల్లో ఇంటింటికి తిరుగుతూ ఉంగరం గుర్తుకు అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామానికి ఐదు సంవత్సరాల పాటు సర్పంచ్ గా సేవలు అందించడంతోపాటు బీఆర్ఎస్ ప్రభుత్వ సహకారంతో గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. గ్రామ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేశామన్నారు. మరోసారి అవకాశం కల్పిస్తే గ్రామాన్ని జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామన్నారు.

## పైనంపల్లిలో బిఆర్ఎస్ అభ్యర్థి కుక్కల మహేంద్ర జోరుగా ప్రచారం

### ఒక్క ఛాన్స్ ఇస్తే పైనంపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం పైనంపల్లి గ్రామంలో సిపిఎం పార్టీ బలపరిచిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కుక్కల మహేంద్ర జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పైనంపల్లి సర్పంచ్ గా ఒక్క ఛాన్స్ ఇస్తే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని గ్రామంలో అన్ని రహదారులు సిసి రోడ్లుగా మారుస్తానని స్వచ్ఛమైన త్రాగునీరు ప్రజలకు అందిస్తానని తెలిపారు. బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలను వేడుకున్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో పైనంపల్లి సొసైటీ చైర్మన్ నాగబండి శ్రీనివాసరావు చిట్లా భాస్కర్ రెడ్డి గ్రామ టిఆర్ఎస్ సిపిఎం నాయకులు వార్డు అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే సొంత మండలంలో

## అస్తవ్యస్తంగా రహదారులు



**వనపర్తి, అక్షిత ప్రతినిధి :** వనపర్తి జిల్లా పెద్దమందడి మండల చిన్న మందడి గ్రామపంచాయతీ సర్పంచ్ ఎలక్షన్లో భాగంగా బిజెపి అభ్యర్థి బలపరిచిన కొమ్ము చంద్రకళ గెలుపు కోసం సోమవారం వనపర్తి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వనపర్తి నుంచి ఎమ్మెల్యే సొంత నియోజకవర్గమైన పెద్దమందడి మండల రోడ్లు గుంతలుగా అస్తవ్యస్తంగా ఉండడంవల్ల రాత్రివేళ సమయంలో ప్రతిరోజు ఏదో రకంగా ప్రమాదానికి గురి అవుతున్నారు,బస్సు సౌకర్యం కూడా కల్పించలేకపోయాడు అటువంటి వ్యక్తులను మనం ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రయోజనం లేదు. నిరుద్యోగుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించి రాజీవ్ యువ వికాసం పథకం కింద స్వయం ఉపాధి కల్పిస్తానని కలంబోలు మాటలు చెప్పింది మహిళలకు స్కూటీ ఇస్తానని దగా చేసింది, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తానని మభ్యపెట్టింది,జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాలు వేస్తామని నమ్మించి మోసం చేసింది కాంగ్రెస్ గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ సర్కారు నిధులతో అభివృద్ధి గ్రామ స్వరాజ్యంగా మార్చేందుకు కృషి చేస్తుంది,బిజెపి పార్టీ కావున,ఇప్పటికైనా ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థాగతగా కార్యదర్శి కేతూరి బుడ్డన్న, జిల్లా నాయకులు రామ్మోహన్ జిల్లా మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్, యువర్ మోర్చా నాయకులు రాజు, రవీందర్ రెడ్డి, బాలరాజు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మీ ఆశీర్వాదంతో గ్రామాభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తాను

### అభ్యర్థి భీమిడి శైలజా లింగారెడ్డి



**వలిగొండ/ అక్షిత న్యూస్:** గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తాను అని వర్కట్పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భీమిడి శైలజ లింగారెడ్డి అన్నారు. మండల పరిధిలోని వర్కట్పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బ్యాట్ గుర్తు రావడం జరిగింది సోమవారం ప్రచారం ప్రారంభించి గ్రామంలోని ఓటర్లను కలిసి ఓటును అభ్యర్థించి బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు అంతేకాకుండా గ్రామ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని మరొకసారి గెలిపించాలని వర్కట్ పల్లి గ్రామ ఓటర్లను ఆమె కోరారు.

## కొత్త కొత్తూరు గ్రామ పంచాయతీలో బిఆర్ఎస్ అభ్యర్థి ధరావత్ సక్కు విస్తృత ప్రచారం

**ఒక్క అవకాశం ఇస్తే కొత్త కొత్తూరుని అభివృద్ధి పథంలో నడిపిస్తా**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** నేలకొండపల్లి మండలం కొత్త కొత్తూరు గ్రామ పంచాయతీలో బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా ధారావత్ సక్కు (భర్త బాలాజీ) కత్తెర గుర్తుకు ఓటు వేయాలని గ్రామంలో విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఒక్క అవకాశం ఇస్తే కొత్త కొత్తూరుని అన్ని రంగాలుగా అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో సాగి రామారావు దేవరశెట్టి రాము పగిడిమర్రి అజయ్ శెట్టిపల్లి నరసింహారావు వల్లాల శ్రీనివాసరావు మూడు నాగేంద్రబాబు వల్లాల వినోద్ లోడంగి కొండలు గుగులోతు రమ గుగులోతు వీరమ్మ మూడు ఆదిలక్ష్మి వల్లాల సత్యవతి దేవ శెట్టి కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## ఫారం 14 తీసుకొని ఓటు వేయవచ్చు

**కలెక్టర్ విజయేందిర బోయి**

**మహబూబ్ నగర్,అక్షిత ప్రతినిధి:** మహబూబ్ నగర్ జిల్లా లో గ్రామపంచాయతీలో ఓటరుగా ఉండి, ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్న, ప్రభుత్వ ఉద్యోగస్తులు, పోస్ట్ ద్వారా బ్యాలెట్ పొందు అవకాశము లేనివారు లేదా పోస్టల్ బ్యాలెట్ వసతి వాడుకోలేని వారు,తమ ఫారం 14 తీసుకొని నేరుగా తమ ఓటు హక్కు ఉన్న మండలంలోని ఎంపీడీవో కార్యాలయం నందు గల పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రము వద్ద తమ ఓటు వేయవచ్చు.ఈ సదుపాయము, మన జిల్లాలో డిసెంబర్ 8వ తేదీన ఫేస్ 1లో ఎన్నికలు జరుగు మండలాలు అయిన, గండీడు మహమ్మదాబాద్ నవాబుపేట రాజాపూర్ మహబూబ్ నగర్ లలో ఉదయము 10:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు సంబంధిత ఎంపీడీవో కార్యాలయము నందు ఉంటుంది.

ఇతర జిల్లాలో ఎలక్షన్ విధులు నిర్వహిస్తూ మహబూబ్ నగర్ జిల్లాలో ఓటు హక్కు కలిగిన ఉద్యోగస్తులందరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చు.

మహబూబ్ నగర్ ఇతర మండలాల్లో ఎలక్షన్ విధులు నిర్వహిస్తూ, తమ సొంత మండలంలో ఓటు హక్కు కలిగిన ఉద్యోగస్తులు అందరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చు అని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఒక ప్రకటనలో తెలిపారు

## కత్తెర గుర్తుకు ఓటేసి గెలిపించండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా



**ఆత్మకూర్(ఎం)అక్షిత న్యూస్:** మండల పరిధిలోని కూరెళ్ళ గ్రామ సిపిఎం బిజెపి పార్టీలు బలపర్చిన బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గడ్డం ముత్తమ్మ సోమవారం పలు వార్డులలో తిరిగి ప్రచారం నిర్వహించారు, అనంతరం మాట్లాడుతూ కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని..గ్రామ అభివృద్ధి నా లక్ష్యమని గ్రామంలోని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు,గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కూరెళ్ల గ్రామంలో సిసి రోడ్లు గాని అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు కానీ పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు, కూరెళ్ళ గ్రామ ఓటర్లు కత్తెర గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు..

# హోంగార్డ్ ఆఫీసర్స్ సంక్షేమానికి కృషి

**హోంగార్డ్ సిబ్బంది సమస్యలపై దర్బార్**

**నల్గొండ జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్**




**నల్గొండ టౌన్, అక్షిత న్యూస్ :** జిల్లా పోలీస్ శాఖలో అంతర్భాగమైన హోంగార్డ్ సిబ్బంది పోలీసులతో సమానంగా శాంతి భద్రతల పరిరక్షణలో అనునిత్యం కష్టపడుతూ క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూన్నారని, వారి సంక్షేమానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడు కృషి చేస్తుందని జిల్లా ఎస్పీ అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో హోంగార్డు సిబ్బందికి ఏర్పాటు చేసిన దర్బార్లో వారి సమస్యల గురించి అడిగి తెలుసుకుని మాట్లాడుతూ ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ లక్ష్యంగా 1946 డిసెంబర్ ఆరున స్వచ్ఛందంగా ప్రారంభమైన హోంగార్డ్ వ్యవస్థ నేడు పోలీసు శాఖలో భాగమై శాంతి భద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ, నేర సంబంధిత విధుల నిర్వహణ వీరి పాత్ర ప్రశంసనీయం అని అన్నారు. హోంగార్డ్ సిబ్బంది సంక్షేమం దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం రోజువారీ వేతనాన్ని రూ.921 నుండి రూ.1000కి, అలాగే పరేడ్ అలవెన్స్‌ను రూ.100 నుండి రూ.200కి పెంచడం, యూనిఫామ్ అలవెన్స్ 7500 రూపాయలు, విధి నిర్వహణలో మరణించిన సిబ్బందికి రూపాయలు ఐదు లక్షల ఎక్స్‌గ్రేషియా లాంటి సంక్షేమాలు ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. సిబ్బంది ప్రతి ఒక్కరు తమకు అప్పగించిన విధులను క్రమశిక్షణతో, అంకిత భావంతో, బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని అన్నారు. అలాగే ఆరోగ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ చూయించాలని తెలిపారు. హోంగార్డ్ సంక్షేమానికి, సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, ఎస్బి డిఎస్పి మల్లారెడ్డి, ఏఆర్ డిఎస్పి శ్రీనివాసులు, ఎస్బిసిఐ రాము, హోంగార్డ్ ఆర్.ఐ శ్రీను, అడ్మిన్ ఆర్.ఐ సంతోష్, యం.టి ఆర్.ఐ సూరపు నాయుడు, ఆర్.ఎస్ ఐ శ్రావణి, హోమ్ గార్డ్ ఆఫీసర్స్, తదితరులు పాల్గొన్నారు



# విద్యార్థుల్లో మానసిక వికాసాన్ని పెంపొందించేందుకు కృషిచేయాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**



**హనుమకొండ, అక్షిత ప్రతినిధి :** జిల్లాలో ప్రభుత్వ, గురుకుల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో మానసిక వికాసాన్ని పెంపొందించేందుకు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు, సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో స్టూడెంట్ వెల్ నెస్ కార్యక్రమం పై వివిధ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో సమన్వయ సమావేశం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులలో మానసిక స్థైర్యాన్ని , ఆహార శైలి, అలవాట్లు, సురక్షిత వాతావరణం కల్పించాలని, విద్యా సంస్థల్లో విద్యార్థుల మానసిక వికాసం పెంపొందించేందుకు నిపుణులతో ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించాలన్నారు. విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెంపొందించే అంశాలను తెలియజేసెలా మెడికల్ ఆఫీసర్స్, పాఠశాలలు, గురుకులాల విద్యాలయాల నుండి ఒక్కో ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థుల మానసిక మానసిక స్థితిని నాలుగు కేటగిరీల వారిగా రెడ్, ఆరెంజ్, ఎల్లో, గ్రీన్ గా గుర్తించి సమస్యాత్మక జోన్ లో ఉన్న పిల్లలకు సైకియాట్రిస్ట్, సైకాలజిస్ట్ లతో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించే విధంగా కౌన్సిలింగ్ నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో డీఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి గోపాల్, డిటిడివో ప్రేమకళ, సాంఘిక సంక్షేమ శాఖ డిడి నిర్మల, జిల్లా మైనార్టీ సంక్షేమఅధికారి గౌస్ హైదర్, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎస్ ప్రవీణ్ కుమార్, గురుకుల విద్యాలయాల డిసిఓలు ఉమా మహేశ్వరి, ప్రసాద్, సైకియాట్రిస్ట్ డాక్టర్ ప్రహసిత్, ఆర్సీఓ రాజ్ కుమార్, ఏఎంవో సుదర్శన్ రెడ్డి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు కజాంపురం దామోదర్,ఇతర అధికారులతో పాటు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# 'షీ'స్ ఇండియా-మహిళల శక్తి, ధైర్యం, అప్రతిహత భావనల వేడుక

### ఆకట్టుకున్న 'షీ'స్ ఇండియా' పోటీలు

### షీ'స్ ఇండియా విన్నర్ జుహీ సింగ్ ఎంపిక




**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** హైదరాబాద్ ఒక ప్రేరణాత్మకమైన. షీ'స్ ఇండియా అనే ప్రత్యేకమైన, సేవ భావంతో నిర్వహించిన అన్ని రంగాల నుంచి వచ్చిన 23 మంది అసాధారణ మహిళలు ఒకే వేదికపై తమ సంకల్పాన్ని జయించామని షీ'స్ ఇండియా వేదికగ తమ ఆనందాన్ని తెలిపారు . 18 ఏళ్ల నుండి 81 ఏళ్ల వయస్సు ఉన్న పాల్గొనేవారితో, ఈ కార్యక్రమం వయస్సు ఏదైనా కావొచ్చు కానీ శక్తి, అందం, ఆకాంక్షలకు వయస్సుతో సంబంధం లేదని సాక్ష్యంగా నిలిచిందని వ్యవస్థాపకురాలు షరాన్ ఫెర్నాండేజ్ అన్నారు. షీ'స్ ఇండియా కేవలం ప్రస్తుతం మాత్రమే కాదు అది ఒక వేదిక, ఒక ఉద్యమం మహిళలు తమ ప్రయాణాల కోసం, తమ సహనానికి, సమాజాన్ని తీర్చిదిద్దడంలో వారు పోషించే పాత్రల కోసం గౌరవించబడిన స్థలం అని సహా సహా వ్యవస్థాపకులు శిల్పా జైన్ అన్నారు. ఇక్కడ పాల్గొనే తమ స్వంత కథని, సవాళ్లను, విజయం అనుభవాన్ని ఈ వేదికపైకి తీసుకువచ్చారు, అందువల్ల ఈ కార్యక్రమం మరింత ప్రభావవంతంగా, మరిచిపోలేని రీతిలో నిలిచిందన్నారు.




ఈ కార్యక్రమంలో అత్యంత భావోద్వేగంతో కూడిన ముఖ్య ఘట్టాలలో ఒకటి మన వుమెన్ వారియర్స్‌కు చేసిన సత్కారం. అడ్డంకులను అధిగమించిన, కష్టకాలంలో నిలబడి పోరాడిన, ధైర్యం మరియు పట్టుదలతో ఇతరులకు ప్రేరణగా నిలిచిన మహిళలను గౌరవించడం స్ఫూర్తిదాయకంగా నిలిచింది. వారి సత్కారం మనకు నిజమైన విజయమేమిటో గుర్తు చేసింది అది పట్టుదల, అభిరుచి, లక్ష్యంలో ఉంటుందని నిర్వాకులు అన్నారు.

# గ్లోబల్ సమ్మిట్‌కు 'సిల్వర్ ఫిలిగ్రీ' బహుమతులు

### కరీంనగర్ కళకు ప్రపంచ వేదిక!



**కరీంనగర్ టౌన్, అక్షిత న్యూస్ :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న గ్లోబల్ సమ్మిట్‌కు హాజరయ్యే ప్రతినిధులకు కరీంనగర్ జిల్లాకు చెందిన ప్రసిద్ధ 'సిల్వర్ ఫిలిగ్రీ' కళాఖండాలను ప్రత్యేక బహుమతులుగా అందించాలని నిర్ణయించింది. ఈ మేరకు, స్థానిక చాచే అప్రూపా జ్యువెలర్స్ ఆధ్వర్యంలో ఈ విలువైన ఫిలిగ్రీ వస్తువులను సిద్ధం చేశారు. ఈ కళాఖండాల తయారీ కోసం దాదాపు వంద మంది కళాకారులు పది రోజుల పాటు అవిశ్రాంతంగా శ్రమించి, సన్నని వెండి తీగలతో అద్భుతమైన డిజైన్లను రూపొందించారు. తాజాగా తయారుచేసిన ఈ బహుమతులను పరిశీలించిన ప్రభుత్వ అధికారులు, వాటి నాణ్యతపై పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు. అంతర్జాతీయ అతిథులకు అందించనున్న ఈ ఫిలిగ్రీ కళాఖండాలను అత్యంత శోభాయమానంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి పెట్టిందని అధికార వర్గాలు వెల్లడించాయి, తద్వారా తెలంగాణ సంస్కృతి, కళా నైపుణ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పాలని లక్ష్యంగా పెట్టుకుంది.

# ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి

### అయ్యప్ప మహా పడిపూజ



**నిజామాబాద్, అక్షిత ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లా నగరంలో గల అయ్యప్ప ఆలయంలో జిల్లా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ఆధ్వర్యంలో, అయ్యప్ప దీక్షపరులు, భక్తులు స్థానికంగా అయ్యప్ప మందిరంలో ప్రత్యేక పూజలు, పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ అయ్యప్ప పడి పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ అయ్యప్ప పడిపూజ కార్యక్రమానికి రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి అయ్యప్ప స్వామి దీక్షాపరులతో, భక్తులతో, అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ తో పాటు కలిసి అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వామి వారి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు.

# అధికారులు రెండవ విడతలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను వినియోగించుకోవాలి

### యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**యాదాద్రి భువనగిరి అక్షిత న్యూస్:** గ్రామపంచాయతి ఎన్నికలు రెండవ విడత పోలింగ్ జరిగే 5 మండలాల్లో పోలింగ్ విధుల్లో పాల్గొనే ఆర్వోలు, ఏ ఆర్వోలు, పి ఓ లు, ఓ పి ఓ లు,జోనల్ ఆఫీసర్ లు, పోలీస్ సిబ్బంది మరియు ఇతర ఎలక్షన్ విధులు కేటాయించిన సిబ్బంది తమ ఓటు హక్కును ( పోస్టల్ బ్యాలెట్) ద్వారా తేదీ:9.12.2025 మరియు 10.12.2025 రెండు రోజులు తమ ఓటు ఉన్న గ్రామ పంచాయతీకి సమబంధించిన మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఫారం-14 ( పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తు ) నింపి ఓటు హక్కును వినియోగించుకోవాలని, మండలా లలో ఓటరు గా నమోదు అయిన వారు తమ ఎన్నికల ఆర్డర్ కాపీ మరియు ఎంప్లాయి గుర్తింపు కార్డు జిరాక్స్ ను ఫారం 14 కు జత చేసి సంబంధిత ఎన్నికల అధికారి అందచేయాలన్నారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు

దీనికి సంబందించి రెండవ విడత లో ఎన్నికలు జరిగే 5 మండలాలు( భువనగిరి, బీబీనగర్,పోచంపల్లి, వలిగొండ మరియు రామన్నపేట )ఎంపీడీవోలు నమూనా పోలింగ్ కేంద్రాన్ని తయారు చేసుకొని సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.

# నవీన్‌కి ఫోటోగ్రఫీలో జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్





**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం ఆచార్లగూడెం గ్రామం కి చెందిన నవీన్ జాతీయ స్థాయి ఫోటోగ్రఫీ పోటీల్లో గోల్డ్ మెడల్ దక్కింది. మొదటి నేషనల్ లెవెల్ ఫోటోగ్రఫీ నిర్వహించిన తెలుగు ఆర్ట్ ఫోటోగ్రాఫి వివిడ్ ఫోటోగ్రఫీ సొసైటీ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు జరిగిన ఫోటోగ్రఫీ వర్క్ షాప్ గాంధారి జీవన విధానా శైలి మీద మదర్ అండ్ చైల్డ్ ఛాయాచిత్రం తీసిన ఫోటోకు ప్రముఖ ఫోటోగ్రాఫర్ శ్రీ నవీన్ (%ఋూ%) జాతీయస్థాయి మొదటి బహుమతి మేమిటో గోల్డ్ మెడల్ సాధించారు. తెలంగాణ ఆంధ్రప్రదేశ్ తమిళనాడు కర్ణాటక మహారాష్ట్ర ఒరిస్సా సహా పలు రాష్ట్రాలకు చెందిన 60 మందికి పైగా ఫోటోగ్రాఫర్లు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఇందులో దిగ్గజ ఫొటోగ్రాఫర్లతో పోటీ పడిన నవీన్ బహుమతి లభించడం విశేషం గతంలోనూ జాతీయస్థాయి పోటీల్లో నవీన్ నగదు పురస్కారాలు గెలుచుకున్నారు. జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్ బహుమతి రావడం పట్ల జిల్లాకు చెందిన ఫొటోగ్రాఫర్లు వీడియోగ్రాఫర్లు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి ఎస్సై పి సంతోష్ ఫోటోగ్రాఫర్ నవీన్ ను అభినందించారు.

# మత్తుతో యువత చిత్తు

## విద్యార్థుల భద్రత కోసం నిర్మల్ పోలీసుల విస్తృత అవగాహన

### డ్రగ్స్ దుష్పరిణామాలు-సైబర్ నేరాలపై ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పోలీసుల చైతన్యం

### జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల



**నిర్మల్, అక్షిత ప్రతినిధి:** డ్రగ్స్ భవిష్యత్తు నాశనం చేస్తాయి. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి. నిర్మల్ జిల్లా లక్ష్మణ చందా పోలీస్ స్టేషన్ పరిధిలోని పీచర గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు, జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల ఐపీఎస్ ఆదేశానుసారం ఈరోజు షి టీమ్, భరోసా అధికారులు,సిబ్బంది




కలిసి ఏ.హెచ్.టి.యు (మానవ అక్రమ రవాణా యూనిట్ ) ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఇందులో భాగంగా విద్యార్థులకు డ్రగ్స్ దుష్పరిణామాలు, సైబర్ నేరాలు,షీ టీమ్ పని తీరు భరోసా సెంటర్ సేవలు,ఆన్లైన్ మోసాల గురించి , మొబైల్‌లో తెలియని లింకులు, ఫ్రాడ్ అకౌంట్లు, డిజిటల్ హరాస్మెంట్ మరియు ఆన్‌లైన్ వేధింపులపై జాగ్రత్తలు, వాటి నిరోధక చర్యలు, ఫిర్యాదు చేసే విధానం గురించి అవగాహన కల్పించారు. అంతే కాకుండా ఈవ్ టీజింగ్ (వేధింపులు) నివారణ %-% పబ్లిక్ ప్రదేశాల్లో జరిగే వేధింపులను ఎలా గుర్తించాలి, వెంటనే ఎలా స్పందించాలి, డయల్ 100, షీ టీమ్ హెల్ప్‌లైన్ నంబర్లను ఎలా వినియోగించుకోవాలి అనే వివరాలను తెలియజేశారు. కార్యక్రమం ముగింపులో విద్యార్థులందరితో డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి, మత్తు పదార్థాలను ఎప్పటికీ వాడకూడదు అనే ప్రతిజ్ఞ చేయించారు. డ్రగ్స్ వల్ల శారీరక%-%మానసిక ఆరోగ్యం దెబ్బతినడం, భవిష్యత్తు ప్రమాదంలో పడే అవకాశాలు ఉన్నాయని విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ రవీందర్, లక్ష్మణ చందా ఎస్ఐ శ్రీనివాస్,షి టీమ్ ఎస్ఐ సుమాంజలి, షీ టీమ్ సిబ్బంది, భరోసా సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరును అభివృద్ధి చేయడానికి ఒక అవకాశం ఇవ్వండి

### ప్రొద్దుటూరు బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి కొరబోయిన గణేష్



**వలిగొండ /అక్షిత న్యూస్:** గ్రామ అభివృద్ధి కోసం ఓ సైనికుడిలా పనిచేస్తానని ఒక అవకాశం ఇవ్వాలంటూ పొద్దుటూరు గ్రామ టిఆర్ఎస్ అభ్యర్థి కోరబోయిన గణేష్ అన్నారు. గ్రామ ప్రజలు యువతి యువకులు, విద్యావంతులు చేతి వృత్తిదారులు అంత ఉంగరం గుర్తుపై ఓటు వేయాలని ఆయన ఓటర్లను కోరారు. సోమ వారం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచ్ గా ఒక అవకాశం కల్పిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంతో పాటు గ్రామ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ అందరి సహకారంతో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు. కాబట్టి ఉంగరం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.

## సమాజ సేవ-దేశ సేవకు గుర్తింపుగా డాక్టరేట్

### ఓం ప్రకాష్, ఆర్మీ జవాన్‌కు ఘన సత్కారం



**నారాయణఖేడ్,అక్షిత ప్రతినిధి:** నారాయణఖేడ్ నియోజకవర్గంలో నాగల్గిద్దా మండలం కారముంగి గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో గౌరవ డాక్టర్ పట్టా పొందిన డాక్టర్ డి. ఓం ప్రకాష్ గారిని, అలాగే ఆర్మీ శిక్షణ పూర్తి చేసుకున్న స్థానిక ఆర్మీ జవాన్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడిన డాక్టర్ ఓం ప్రకాష్ యువత దేశసేవ, జాతీయత, సమాజాభివృద్ధిలో ముందుండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు శ్రావణ్ కురుమ, సిద్ధప్ప కురుమ, జగన్నాథ్ కురుమ,నర్సప్ప తదితర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రతి వార్డులో పరిశుభ్రతే లక్ష్యం

### మున్సిపల్ సిబ్బంది మురికి, పిచ్చి మొక్కల తొలగింపు



**నారాయణఖేడ్, అక్షిత ప్రతినిధి:** నారాయణఖేడ్ పట్టణంలోని గౌలి గల్లీ మరియు పటేల్ కాలనీల్లో మురికి కాలువలలో పేరుకున్న మురికిని, అలాగే పక్కన పెరిగిన పిచ్చి మొక్కలు,చెత్తాచెదారాన్ని మున్సిపాలిటీ సిబ్బంది తొలగించారు. మున్సిపల్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసుల పర్యవేక్షణలో జరిగిన ఈ పనులు మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ ఆదేశాల మేరకు చేపట్టబడ్డాయి. కాలువలలోని మురికిని పూర్తిగా తొలగించి దుర్వాసన రాకుండా బ్లీచింగ్ పౌడర్ వేసినట్లు అధికారులు తెలిపారు. ప్రతి వార్డులోనూ ఇలాంటి శుభ్రత చర్యలు నిరంతరం కొనసాగుతున్నాయని మున్సిపాలిటీ వెల్లడించింది.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరూ సైనికుల కృషి చేయాలి



**కోదాడ అక్షిత ప్రతినిధి:** చిలుకూరు మండల పరిధిలోని జానకి నగర్ తండా గ్రామ పంచాయితీ ఎన్నికల్లో సర్పంచ్, తో పాటు 8 వార్డు మెంబర్లల గెలుపు కోసం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సైనికుల పని చేయాలని జనసేన బిజెపి టిడిపి బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి భానోత్ అనూష రవికుమార్ అన్నారు, జానకి నగర్ తండ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా భానోత్ అనూష రవికుమార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఏకగ్రీవంగా ఎంపిక చేసింది ఈ సందర్భంగా సోమవారం గ్రామంలో పెద్ద ఎత్తున ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి తమను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి అనూష మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కటొక్కటిగా అమలు చేస్తుందని జానకి నగర్ తండా గ్రామంలో నెలకొని ఉన్న అనేక సమస్యల పరిష్కారానికి కృషి చేస్థానని అలాగే గ్రామ మౌలిక సదుపాయాలు ఏర్పాటుకు తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాధ ఉత్తంకుమార్ రెడ్డి కోదాడ శాసనసభ్యురాలు నలమాద పద్మావతి రెడ్డి పూర్తి సహాయ సహకారాలతో పెద్దఎత్తున నిధులు తీసుకువచ్చి అభివృద్ధికి కృషి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు గ్రామ ప్రజలు పార్టీలకతీతంగా అమూల్యమైన ఓటు ను కత్తెర గుర్తుపై ఓటు వేసి సర్పంచ్ అభ్యర్థి అయిన నాకు 8 మంది వార్డు మెంబర్లకు ఓటు వేసి అత్యధిక మెజార్టీలో గెలిపిస్తే ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి కానుకగా ఇద్దామని తెలిపారు గ్రామంలో గ్రంథాలయ ఏర్పాటుకు కృషి అలాగే వైకుంఠ రథాన్ని దాతల సహకారంతో ఏర్పాటు ముఖ్యంగా గ్రామములోని డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేయటం సిసి రోడ్లు మురికి కాలువ స్మశాన వాటికకు ఐదుకుంటల స్థలాన్ని ఖరీదు చేసి ఇస్తానని ప్రజలకు హామీ ఇచ్చి ఓట్లు అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో బట్టు ఠాకూర్, రాఘవేంద్ర ,పవన్ కళ్యాణ్ ఇస్లావత్ ఉపేందర్ , బర్మావత్ స్వాతి, బర్మా వత్ సురేష్ బానోత్ పార్వతి.

## ఆశీర్వదించండి..స్వచ్ఛమైన పరిపాలన అందిస్తా: పట్ల లక్ష్మీ

### గౌరిగూడెం బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** స్థానిక సర్పంచ్ ఎన్నికల నామినేషన్ లో భాగంగా మండల పరిధిలోని గౌరీగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పట్ల లక్ష్మీ మందపాటి చెన్నారెడ్డి,బి.ఆర్.ఎస నాయకుల ఆధ్వర్యంలో నామినేషన్ దాఖలు చేశారు. గౌరిగూడెం గ్రామపంచాయతీ రిజర్వేషన్ ఎస్టి కావడంతో ఆమెకు బిఆర్ఎస్ నాయకుల ఆదేశం మేరకు నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలకు సేవ చేసే అదృష్టం పెద్ద నాయకులు కల్పించారని, గ్రామ ప్రజలందరూ ఆశీర్వదించి గెలిపిస్తే స్వచ్ఛమైన సేవ ప్రజలకు అందిస్తానని, స్వార్థం లేకుండా పరిపాలన సాగిస్తానని, అభివృద్ధి ప్రధాన ధ్యేయంగా పరిపాలన చేస్తానని, ప్రజలకు కావలసిన పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారిస్తానని, సిసి రోడ్లు,డ్రైనేజ్,ఏ ఒక్కరికి ఇబ్బంది లేకుండా పరిపాలన చేస్తానని, అధిష్టానం, పెద్దలు,గ్రామ ప్రజల సహాయ సహకారాలతో ముందుకు నడిపిస్తానని, ప్రతి ఒక్కరూ నాకు ఓటు వేసి గెలిపించే విధంగా కృషి చేయాలని నాకోసం ఒక అవకాశం ఇచ్చినందుకు గెలిపించాలని మనస్ఫూర్తిగా కోరారు. కేసిఆర్ పరిపాలనలో గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి,గ్రామ అభివృద్ధికి మంచి ప్రణాళిక రూపొందించారని, రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చేశారని, బిఆర్ఎస్ హయాంలో గ్రామాలు సుందరంగా ఉన్నాయని, పచ్చదనానికి మారు పేరుగా ఉత్తమ గ్రామాలుగా ఉన్నాయని, అదే తరహాలో పరిపాలన అందిస్తానని,ప్రతి ఒక్కరు మీ అమూల్యమైన ఓటు నాకు వేసి గెలిపించాలని కోరారు. నామినేషన్ కార్యక్రమంలో మందపాటి ప్రసాద్ రెడ్డి,వినుకొండ నారాయణమ్మ, చిలకా రాంబాబు, తోటకూరి శివ రాంబాబు, రాజేశ్వరి, శాంతి ప్రియ,జక్కంపూడి పార్వతి, వాసవి రాము, ఆముదాల వెంకటలక్ష్మి, బి ఆర్ ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.